# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం | 29 ఆగస్టు 2024 | పేజీలు 8


గత మార్చి 7న కూల్చివేతలు జరిపిన అక్రమ నిర్మాణం, మళ్ళీపూర్తి..



## ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డికి...

# రెవెన్యూ నోటీసులు




- చేతులు కాలాక ఆకులు పట్టుకుంటున్న రెవెన్యూ యంత్రాంగం..
- నీటిపారుదల, మున్సిపల్ శాఖ అధికారులూ ఈ నిర్లక్ష్యంలో భాగస్తులే..!
- 2021 మే 27న "పెన్ పవర్" దినపత్రికలో ప్రత్యేక కథనంతో హెచ్చరించినా పట్టించుకోని వైనం..

- దుండిగల్ ఎంఎల్ఆర్ఐటిఎం..ఐఏఆర్ఈ ఇంజనీరింగ్ కళాశాలలకు రెవెన్యూ నోటీసులు..
- చిన్నదామెర చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో 08-24 ఎకరాలు కబ్జాపై మరోసారి నోటీసులు..
- 2024 ఫిబ్రవరి 17న చెరువు ఆక్రమణలను పరిశీలించిన న్యాయ నిపుణుల బృందం..
- న్యాయ నిపుణుల బృందం వెంట రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులు..
- 2024 ఫిబ్రవరి 20న మూడు శాఖల అధికారులతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ కబ్జాల పరిశీలన..
- 2024 మార్చి 7న డిమాలిషన్ షురూ, విద్యార్థులను ఉసిగొలిపిన కళాశాల యాజమాన్యం..
- ఉద్రిక్త వాతావరణంలో కూల్చివేతలు.. సాయంత్రం వరకు హైకోర్టు ఉత్తర్వులతో చర్యలకు ఫులిస్టాప్..
- గ్రేటర్ హైదరాబాద్‌లో "హైడ్రా" దూకుడుతో.. మరోసారి ఈనెల 22న రెవెన్యూ నోటీసులు..

-2లో




**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 28:** నేతల సిఫార్సులకే ప్రాధాన్యత ఇచ్చిన..! రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు..! నేడు చెరువులకు ఇలాంటి గతి పట్టించారు.. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా.. సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి దుండిగల్ చిన్నదామెర చెరువు ఉదాహరణగా చెప్పవచ్చు.. 2021 మే 27న"పెన్ పవర్" దినపత్రికలో "ఎంఎల్ఆర్ఐటిఎం" కళాశాల యాజమాన్యం..! చెరువు ఆక్రమణలపై "పక్కా ప్లాన్‌తో చిన్నదామెర చెరువుకు స్కెచ్" అన్న కథనాన్ని ప్రచురించినా..! చర్యలు తీసుకోలేదు..! నేడు అదే కబ్జాలపై నోటీసులు ఇచ్చారు సంతోషం, కానీ ఇది ఎప్పుడో చేసి ఉంటే అధికార యంత్రాంగం విమర్శల పాలు అయ్యేదా..! ఆపరేషన్ "హైడ్రా" లిస్టులోకి దుండిగల్ మండలం వెళ్ళేదా..? దుండిగల్ తాండా-1 సమీపంలో ఉన్న "కుమ్మరికుంట" నుండి చిన్నదామెర లేక్ఐడి నెం.2811 చెరువుకు వచ్చే "కట్టుకాలువ నిర్వహణ" లేకపోవడంతో పలుచోట్ల ఆక్రమణకు గురైంది.. నర్సాపూర్ హైవే కింద కొత్త, ప్రైవేటు వెంచర్‌లో కొంత ఆక్రమణకు గురైనట్లు స్థానికుల ఫిర్యాదుతో 2021 మే 27న "పెన్ పవర్" దినపత్రికలో ప్రత్యేక కథనం..

# కాల్పుల కలకలం..!

## తుపాకీ టార్గెట్ ఎవరు..?

## నిందితుడు నరేష్ బీఆర్ఎస్ నేతగా గుర్తింపు..

- జీడిమెట్ల పియస్ పరిధి గాజులరామారంలో కాల్పుల కలకలం..
- తుపాకీ ఎవరి కోసం తెచ్చారు..? ఎందుకోసం తెచ్చారు..?
- లైసెన్స్ ఉందా లేదా..? టార్గెట్ ఒక్కరేనా ఇంకా చాలా మంది ఉన్నారా..?
- గన్ కల్చర్‌ను ప్రోత్సహిస్తున్న నాయకులు ఎవరు..?
- పోలీసుల అదుపులో నరేష్ అనుచరులు.. ప్రధాన నిందితుడు నరేష్ కోసం పోలీసుల గాలింపు..

-3లో



నరేష్ కాల్పుల జరిపిన నిందితుడు.. పక్కనే సహచరుడు..

# పార్కుస్థలం ఆక్రమణ కూల్చివేత..



- "పెన్ పవర్" కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు..
- సింహపురి కాలనీ ఏ-బ్లాక్‌లో అక్రమ ప్రహరీగోడ నేలమట్టం..
- కమిషనర్ సత్యనారాయణ, టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా ఆధ్వర్యంలో కూల్చివేతలు..
- పార్కు స్థలాలు కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ హెచ్చరిక..

-4 లో

# రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా.. చర్యలు చేపట్టండి..

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం..
- రోడ్లు, ట్రాఫిక్, మున్సిపల్,ఆర్అండ్‌బి, ఎన్ హెచ్ సంబంధిత అధికారులతో సమావేశం..
- ప్రమాద స్థలాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి..
- జిల్లాలో 19 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని ట్రాఫిక్ ఎసిపి తెలిపారు..
- వెంటనే వాటికి తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ వివరించారు..
- రోడ్డు ప్రక్కన ఉన్న నాలాలను క్లీయర్ చేసి వర్షపు నీరు నిలువ కుండా చూడలి..
- మున్సిపల్ కమీషనర్‌లను కలెక్టర్ ఆదేశించారు..



-3 లో

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డికి.. రెవెన్యూ నోటీసులు..





చెరువు కబ్జాపై 2021 మే 27న పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన కథనం..
























చిన్నదామెర చెరువు కబ్జాలో కళాశాల బస్సుల పార్కింగ్..

- మొదటి పేజీ తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ విలేజ్ చిన్నదామెర లేక్ఐడి నెం. 2811 చెరువు ఎఫ్టిఎల్, బఫర్ జోన్‌లో 08-24 ఎకరాలు ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలకు..! ఈనెల 22న రెవెన్యూ అధికారులు మరోసారి నోటీసులు జారీచేశారు.. ఈఏడాది గత మార్చి 7న కూల్చివేతల అనుభవాల దృష్ట్యా రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తం అయినట్లు సమాచారం.. గత కూల్చివేతల్లో ఓ అధికారిపై కంటెమ్ట్ కింద నేటికీ కోర్టుకు హాజరు అవుతున్నారు..కళాశాల యాజమాన్యం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి బిగ్ షాక్ తగిలిందనే చెప్పవచ్చు.. ఆయనకు సంబంధించిన "ఎంఎల్ఆర్ఐటిఎం.. ఐఏఆర్ఈ కళాశాలలకి రెవెన్యూ అధికారులు నోటీసులు పంపించారు.. సర్వే నంబర్ 489 లో 1 ఎకరంలో కళాశాల భవనాలు.. 485, 488, 484 సర్వే నెంబర్‌లో రెండు ఎకరాలాలళల షెడ్ల నిర్మాణాలు..

సర్వే నెం. 492 ,489 లలో మూడు ఎకరాల్లో పార్కింగ్ స్థలాలు.. కాలేజీ రోడ్లకు 2.24 ఎకరాలు ఆక్రమించినట్లు నోటీసులో పేర్కొన్నారు.. చెరువును కబ్జాచేసి మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజ్ అండ్ ఐఏఆర్ఈ కబ్జాచేసినట్లు నోటీసులో నిర్ధారించారు.. నోటీసు జారీచేసిన తేదీనుండి 7 రోజుల్లోపు దుండిగల్ గ్రామంలో ఉన్న చిన్నదామెర చెరువులో నిర్మాణాలను తొలగించాలని కళాశాల యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు.. లేని యెడల T.S. IPC సెక్షన్ 23 ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోబడునని పేర్కొన్నారు.. నీరు, భూమి, చెట్లు 2002 చట్టం, నీటిపారుదల చట్టం 1357 ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలియ పరిచారు..



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

No.B/1083/2023 Dated: 20.08.2024

NOTICE U/S 23 OF THE A.P. WATER AND LAND AND TREES ACT, 2002 AND AP (TA) IRRIGATION ACT, 1357 FASLI

Sub:- Lakes - Medchal-Malkajgiri District - Malkajgiri Division - Gandimaisamma-Dundigal Tahsil - Dundigal Village - Chinnadamera Cheruvu - W.P.No. 14728 of 2007 - Illegal constructions made in the tank bed areas - Orders passed by the Hon'ble High Court - Orders - issued.

Ref:- 1. W.P.No. 14728 of 2007 in the Hon'ble High Court of Telangana.
2. The District Collector, Medchal-Malkajgiri District, Lr.No.LP/2431/2023, Dated:19.12.2023.
3. The Addl. Advocate General, High Court, Hyderabad, Lr.No.745/2024, dated:02.08.2024
4. The Addl. Collector (Local Bodies), Medchal-Malkajgiri District, Lr.No. LP/158/2016, Dated: .08.2024.

*****

Through the subject and references cited, wherein the District Collector, Medchal-Malkajgiri District has informed that Sri. Anil C Dayakar has filed a W.P.No. 14728 of 2007 regarding the illegal constructions made in the (13) tank bed areas in Hyderabad and Ranga Reddy District(Erstwhile) with a request to direct the concerned authorities to restrain the encroachers from constructing illegally in the lake beds evict them and protect the water bodies and their ecosystem. Further informed that, the Hon'ble High Court in its order has directed to submit report on the status of the tank beds of the Lakes in question and the encroachments made thereon and to mark the full tank level of the tanks in question and fix the boundaries and contours of the said Lakes by stones. Hence, requested to conduct a joint inspection on the Lake Chinna Damera Cheruvu, which pertains to Gandimaisamma-Dundigal Mandal and to submit report on the details of encroachments falling in the FTL/Buffer areas of the said lake.

During joint inspection of Chinna Damera Cheruvu, situated at Dundigal Village of Gandimaisamma-Dundigal Mandal and found that, the encroachments covered in above said lake is detailed as shown below:

| Sy.No. | Encroachment Type in FTL & Buffer | Area in (Ac.-Gts) |
|---|---|---|
| 489 | Buildings | 1-00 |
| 485, 488, 484 | Permanent Sheds | 2-00 |
| 492, 489 | Vehicle parking | 3-00 |
| | MLR College roads | 2-24 |
| | Total | 8-24 |

And, the total extent shown above extent is covered by Marri Laxman Reddy Institute of Technology College. & IARE.

In view of the above circumstances, you are hereby directed to remove the above structures in the Chinna Damera Cheruvu situated at Dundigal Village within (07) days from the date of receipt of this Notice or else necessary action will be initiated by the under signed U/s 23 of the T.S. Water and Land and Trees Act, 2002 and appropriate sections of TS (TA) Irrigation Act, 1357 Fasli.

Tahsildar,
Gandimaisamma-Dundigal Tahsil.

To
Marri Laxman Reddy Institute of Technology College.
1] Deputy Executive Engineer, I & CAD, IB Sub-Division, Medchal-Malkajgiri District for information and necessary action.

రెవెన్యూ అధికారులు జారీచేసిన నోటీసు..

# రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా.. చర్యలు చేపట్టండి..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..



జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్(లోకల్‌బాడీస్) రాధికా గుప్తా..



సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం..

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం..
- రోడ్లు, ట్రాఫిక్, మున్సిపల్,ఆర్అండ్‌బి, ఎన్ హెచ్ సంబంధిత అధికారులతో సమావేశం..
- ప్రమాద స్థలాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి..
- జిల్లాలో 19 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని ట్రాఫిక్ ఏసిపి తెలిపారు..
- వెంటనే వాటికి తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ వివరించారు..
- రోడ్డు ప్రక్కన ఉన్న నాలాలను క్లీయర్ చేసి వర్షపు నీరు నిలువ కుండా చూడలి..
- మున్సిపల్ కమీషనర్‌లను కలెక్టర్ ఆదేశించారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 28:** సాధారణ వర్షపాతానికి రోడ్లపై నీరు నిలువకుండా చూడాలని, నాలాల పూడికతీతతో వర్షపు నీరు వెళ్లే మార్గాలను క్లీయర్ చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సంబంధిత అధికారులను ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా రహదారి భద్రత సమావేశంలో,జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో కలిసి కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రోడ్లు, ట్రాఫిక్, మున్సిపాలిటి, ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా లోని రోడ్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. చిన్నపాటి వర్షానికి రోడ్లపై నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్, ట్రాఫిక్ అధికారులకు కలెక్టర్ సూచించారు.. జిల్లాలోని ప్రమాదాలు ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు సరైన ప్రణాళిక రూపొందించి తద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 19 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని ట్రాఫిక్ ఏసిపి తెలుపగా..! వాటికి తీసుకోవలసిన చర్యలను కలెక్టర్ వివరించారు.. ఈ ఏడాది జరిగిన ప్రమాదాలు, మరణాల గురించి సంబంధిత



అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలకు కారణలైన అధిక స్పీడు, ఇరుకైనరోడ్లు, ట్రాఫిక్ జామ్ వంటి అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. అవసరమైన చోట కల్వర్టులను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రక్కన ఉన్న నాలాలను క్లీయర్ చేసి వర్షం నీరు ఆగకుండా చూడలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. రహదారుల వెంట వీధి దీపాలను ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగకుండా చూడాలన్నారు. అధిక నిధులు అవసరమైన పనులకు ప్రణాళికలు తయారు చేసి నివేదికలు పంపాలని కలెక్టరు సంబంధిత అధికారులకు ఆదేశించారు. సంబంధిత అధికారులందరు సమన్వయంతో పనులు చేపట్టాలని కలెక్టరు తెలిపారు. జిల్లా రహదారి భద్రతా అనే అంశంపై పాఠశాల విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి క్యాంపెయిన్లు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ మల్కాజిగిరి ఏసిపి శ్రీనివాసరావు, ట్రాపిక్ రాచకొండ ఇన్స్పెక్టర్ ప్రదీప్ బాలు, ఎన్ హెచ్ 44 పిడి ఎల్.ఎస్ . రావు, ఆర్ అండ్ బి డిఈఈ సరిత, ఏఈఈ శ్రీనివాసమూర్తి, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# కాల్పుల కలకలం..!

## పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టాలి: బీజేపీ నేత..

కాల్పుల కలకలం సృష్టించిన నిందితుడు నరేష్ మల్లంపేట్ బిఆర్ఎస్ నాయకుడిగా గుర్తింపు ఉందని..! ఓ ప్రజా ప్రతినిధి అనుచరుడు అయిన నరేష్ మంగళవారం రాత్రి గాజులరామారంలో కాల్పులకు తెగబడటాన్ని నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఓ ప్రకటనలో ఆరోపిస్తూ, ఖండించారు.. ఈ కేసును పోలీసులు లోతుగా దర్యాప్తు చేయాలని, గతంలో బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయడం, దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై కేసులు పెట్టడం జరిగిందని ఆయన ఆరోపించారు.. ఇటీవల మల్లంపేట్ కెవిఆర్ లేఔట్ పార్కుల కబ్జాల్లో ఇతను ప్రముఖ పాత్ర వహించినందుకు ఇతనిపై కలెక్టర్‌కి, కమిషనర్ హైడ్రాకి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆరోపించారు.. ఇతనిపై ఇతనికి సహకరించిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధిపై లోతుగా దర్యాప్తు జరపాలని పోలీసులను కోరారు.. అక్రమంగా ఆయుధం ఎందుకు తెచ్చారు..? వారి టార్గెట్‌లో ఎవరెవరు ఉన్నారనే విషయాన్ని ఛేదించాలని బీజేపీ నేత ఆకుల సతీష్ ప్రకటనలో పోలీసులను కోరారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 28:** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి గాజుల రామారంలో కాల్పుల కలకలం స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తుంది.. గాజులరామారం లోని ఎల్.ఎన్ బార్ అండ్ రెస్టారెంట్ క్యాషియర్ అఖిలేష్‌పై ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు, ఫిర్యాదులో పేర్కొన్నారు.. మంగళవారం రాత్రి గౌతమ్, పూర్ణిమ, అజయ్ ఎల్.ఎన్ బార్ వద్ద బైక్‌ల నుండి పోట్రోల్ దొంగలించడానికి ప్రయత్నిస్తుండగా, గమనించిన బార్ క్యాషియర్ అఖిలేష్ అడ్డుకోవడంతో గొడవ మొదలైనట్లు తెలుస్తోంది.. ఇంతలోనే పూర్ణిమ తన భర్త నరేష్‌కి ఫోన్ చేయడంతో..! మల్లంపేట్‌లో ఉండే నరేష్ థార్ వాహనంలో మరో నలుగురిని డ్రైవర్ శివ, సోహెల్, నరేష్, మరొకరిని వెంటబెట్టుకుని గాజులరామారం చేరుకున్నారని.. అఖిలేష్ బార్ వెనుకవైపుకు వెళ్తుండగా నరేష్ వచ్చీ రాగానే తుపాకీతో 3-4 రౌండ్లు కాల్పులు జరిపినట్లు ఆరోపిస్తున్నారు.. కాల్పుల శబ్దంతో బార్ సిబ్బంది దూరంగా పరుగు తీశారు..! ఇంతలోనే విషయం తెలుసుకున్న బార్ అండ్ రెస్టారెంట్ యజమాని అక్కడికి చేరుకుని విచారిస్తుండగా నిందితుడు నరేష్ పరారయ్యే క్రమంలో, బార్ యజమానిని థార్ వాహనంతో స్వల్పంగా ఢీకొట్టి పారిపోయాడని ఆరోపించారు.. ఎల్.ఎన్ బార్ అండ్ రెస్టారెంట్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.. నరేష్ సహచరులు పోలీసుల అదుపులో ఉండగా, ప్రధాన నిందితుడు నరేష్ కోసం




నరేష్ ఉపయోగించిన నూతన థార్‌వాహనం..

పోలీసులు గాలిస్తున్నారు.. నిందితుడు నరేష్ గతంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పత్రికా విలేఖరిపై దాడి కేసులో ఏ-2 గా ఉన్నట్లు సమాచారం.. ఈ కేసు 2022 లో దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయింది..



పెన్ పవర్

తెలంగాణ రౌండప్

28 ఆగస్టు 2024 | పేజీలు 8

బుధవారం

# పార్కుస్థలాలకు... రిజిస్ట్రేషన్‌లు

దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ సింహపురి కాలనీలో ఈ తతంగం..

సంక్షేమ సంఘాల కనుసన్నల్లోనే అంటూ ఆరోపిస్తున్న స్థానికులు..

- దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ సింహపురి కాలనీలో పార్కుస్థలం విక్రయించి రిజిస్ట్రేషన్..
- కమిషనర్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్న ఫిర్యాదు దారులు..
- "ఏ-122 అపార్ట్‌మెంట్ పక్కనే పార్కుస్థలంగా గ్రామ పంచాయతీ హయాంలోనే హెచ్చరిక బోర్డు..
- సింహపురి కాలనీ సర్వే నెంబర్ 442, 443 "ఏ బ్లాక్‌లో" పార్కుస్థలం 111.80 గజాలు విక్రయం..
- డి-బ్లాక్‌లో ప్లాట్ నెం.333, 334 పక్కనే మరో 450 గజాలు విక్రయించినట్లు స్థానికుల సమాచారం..
- డి-బ్లాక్‌లోనే టెంపుల్ కాంప్లెక్స్ పేరుతో మరో పార్కుస్థలం కబ్జాకు సిద్ధం అంటున్న స్థానికులు..

SIMHAPURI COLONY



పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్



# పార్కుస్థలం ఆక్రమణ కూల్చివేత

- "పెన్ పవర్" కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు..
- సింహపురి కాలనీ ఏ-బ్లాక్‌లో అక్రమ ప్రహరీగోడ నేలమట్టం..
- కమిషనర్ సత్యనారాయణ, టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా ఆధ్వర్యంలో కూల్చివేతలు..
- పార్కు స్థలాలు కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ హెచ్చరిక..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 28: దుండిగల్ మున్సిపల్ పరిధి బౌరంపేట్ సింహపురి కాలనీలో పార్కు స్థలం కబ్జాను మున్సిపల్ అధికారులు బుధవారం కూల్చివేశారు.. "పెన్ పవర్" దినపత్రికలో బుధవారం వచ్చిన "పార్కుస్థలాలకు.. రిజిస్ట్రేషన్‌లు" అన్న వార్తా కథనానికి కమిషనర్ సత్యనారాయణ, టౌన్‌ప్లానింగ్ అధికారిని సంజునా స్పందించి దగ్గరుండి కూల్చివేశారు.. సర్వే నెం.442, 443 ఏ-బ్లాక్‌లో 122 ప్లాట్ అపార్ట్‌మెంట్ పక్కనే ఉన్న పార్కుస్థలంలో కొంత భాగం,111.80 గజాలు విభజించి 122/1 గా దయాకర్ రెడ్డి అనే వ్యక్తి, శ్రీరాములు అనే వ్యక్తికి గత నెలలో (2024 జులై) లో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసినట్లు స్థానికులు ఇచ్చిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో స్పష్టంగా చూపించారు.. సింహపురి కాలనీ కబ్జాలపై వచ్చిన వార్తా కథనానికి చర్యలు చేపట్టడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.. అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ, పార్కుస్థలానికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.. అదేవిధంగా తప్పుడు రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయించాలని తెలిపారు.. సింహపురి కాలనీలో మరికొన్ని పార్కులు కబ్జా చేసేందుకుసిద్ధంగా ఉన్నారని,పార్కుస్థలాల పరిరక్షణకు ముందస్తుగా చర్యలు తీసుకొని ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు..



# మూడు నెలల కోర్సు చేసేందుకు బ్రిటన్ వెళ్లిన అన్నామలై...

# తమిళనాడు బీజేపీ శ్రేణుల భావోద్వేగ వీడ్కోలు

**ప్రఖ్యాత ఆక్స్ ఫర్డ్ వర్సిటీలో ఫెలో షిప్ కు అవకాశం**

**మూడు నెలలు తమిళనాడుకు దూరంగా ఉండనున్న అన్నామలై**

**ఫోన్ ద్వారా పార్టీ శ్రేణులకు అందుబాటులోనే ఉంటానన్న అన్నామలై**



హైదరాబాద్ పెన్ పవర్:తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై ఉన్నత విద్యాభ్యాసం కోసం బ్రిటన్ వెళ్లారు. ప్రఖ్యాత ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో వెవెనింగ్ గురుకుల్ ఫెలోషిప్ ఫర్ లీడర్ షిప్ అండ్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్ కోర్సులో చేరే అవకాశం వచ్చింది. ఈ కోర్సు కాల వ్యవధి మూడు నెలలు.

కాగా, యూకే బయల్దేరే ముందు చెన్నై ఎయిర్ పోర్టులో భావోద్వేగభరిత దృశ్యాలు కనిపించాయి. కార్యకర్తలు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. విమానం ఎక్కే ముందు అన్నామలై మీడియాతో మాట్లాడుతూ, మూడు నెలల ఫెలోషిప్ కోసం ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో చేరేందుకు వెళుతున్నానని వెల్లడించారు. రాష్ట్ర పార్టీ వ్యవహారాలను సీనియర్ నేతలందరూ పర్యవేక్షిస్తారని తెలిపారు. ఓ ఫెలోషిప్ కు ఎంపికవడం తనకు ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. ఆక్స్ ఫర్డ్ వర్సిటీ విద్యార్థిగా ఉన్నప్పటికీ, సమస్యలపై ప్రకటనల ద్వారా ఎలుగెత్తుతానని, తమిళనాడు ప్రభుత్వంతో పోరాటం కొనసాగిస్తానని అన్నామలై స్పష్టం చేశారు. నా హృదయం, నా కళ్లు ఇక్కడే ఉంటాయి... పార్టీ శ్రేణులకు, నేతలకు ఫోన్ ద్వారా ఎప్పుడూ అందుబాటులోనే ఉంటాను అని వెల్లడించారు.

# కేటీఆర్‌ను వాళ్ల నాన్నే నమ్మడు..

# ఓడిపోయిన దొంగ హరీష్ : సీఎం రేవంత్



హైదరాబాద్ పెన్ పవర్:ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి తీరామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రుణమాఫీ పై హరీష్ రావు చేసిన సవాల్ కు కట్టుబడి లేదు. హరీష్ రావు దొంగ.. రాజీనామా చేయకుండా పారిపోయారని విమర్శించారు. ఓడిపోయిన దొంగ హరీష్ రావు అని అన్నారు రేవంత్ . రుణమాఫీ కాలేదంటే కేటీఆర్ హరీష్ రావు గ్రామాలు తిరగాలన్నారు రేవంత్.రాష్ట్రంలో అన్ని గ్రామాలు తిరిగి రైతుల ఖాతాలను లిస్టు తయారుచేసి కలెక్టర్లకి ఇవ్వాలన్నారు కేటీఆర్ కొడంగల్ కు వెళ్తానంటనే స్వాగతిస్తానని చెప్పారు. కేటీఆర్ కొడంగల్ కు వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడాలన్నారు. కేటీఆర్ ను వాళ్ల తండ్రి కేసీఆరే నమ్మరన్నారు రేవంత్. మేము ఎవరిని భయపెట్టి పార్టీలో చేర్చుకోవడం లేదన్నారు రేవంత్. తమకు కావలసినంత బలం ఉందన్నారు. చెరువులపై హరీష్ రావుకు మంచి అవగాహన ఉంది అందుకే ఆయన హయాంలో కమిషన్ కాకతీయ వచ్చిందన్నారు. చెరువుల కబ్జాలపై నిజనిర్ధారణ కమిటీ వేసి హరీష్ రావును ముందు పెడదాం. ఎవరి కబ్జాలు ఏంటో అప్పుడు తెలుతుందన్నారు.

కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడు ఆయన బయటకు రావాలి ప్రజల కోసం పోరాటం చేయాలన్నారు రేవంత్. కేసీఆర్ కి ప్రతిపక్ష నాయకుడి హోదాలో జీతాలు ఇస్తున్నామని చెప్పారు రేవంత్. జీతం తీసుకుంటున్నందుకైనా కేసీఆర్ ప్రజల్లో తిరగాలన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను వాడుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ప్రజల కోసం పనిచేయకపోతే ఎలా? అని ప్రశ్నించారు. వాల్మీకి స్కేమ్ తో మాకు సంబంధం లేదన్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణ ఖాతాలు ఉన్నంత మాత్రాన తమకు సంబంధం ఉంటుందా? అని ప్రశ్నించారు. వాల్మీకి స్కామ్ లో బీఆర్ఎస్ నేతలకే లింకులు ఉండొచ్చన్నారు. డ్రగ్స్ కోసం కొంతమంది బీఆర్ఎస్ నేతలు బెంగుళూరు వెళ్లడం అందరికీ తెలిసిందేనన్నారు. పార్టీలో చేరేవారు మా పాలన నచ్చి చేరుతున్నారు.

రెండు రాష్ట్రాల చిక్కుముడులు రేవంత్ రెడ్డి వచ్చాకే చాలావరకు పరిష్కారం అయ్యాయని చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి. జనాభా ప్రాతిపదికన అప్పుల పంపకంపై రేవంత్ వచ్చాకే ఏపీ..తెలంగాణ మాట వింటుందన్నారు.

## ఓరి నీచుడా.. హోటల్ గదిలో రహస్య కెమెరాలు .. జంటలకు బ్లాక్ మెయిల్




హైదరాబాద్ పెన్ పవర్: హోటల్ రూమ్ లో స్టే చేస్తున్నారా? అయితే జాగ్రత్త..రూంకి వెళ్లినప్పుడు ఎందుకైనా మంచిది ఒక్కసారి గదిని మొత్తం జాగ్రత్తగా పరిశీలించండి. ఎందుకంటే ఈ మధ్య రహస్యంగా కెమెరాలు అమర్చి దంపతులు ఏం చేస్తున్నారో చూస్తున్నారు. అంతేగాకుండా వాటిని రికార్డ్ చేసి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నారు. ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. లేటెస్ట్ గా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీలో ఇలాంటి ఘటనే జరిగింది. ఎయిర్ పోర్ట్ రహదారిలో ఉన్న సీతా గ్రాండ్ హోటల్ రూమ్స్ లో యాజమాన్యం సీసీ కెమెరాలు అమర్చిన విషయం వెలుగులోకి వచ్చింది. లైట్స్ లో అమర్చిన కెమెరాలను గుర్తించిన దంపతులు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హోటల్ ను సీజ్ చేశారు. ఓనర్ ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఎయిర్ పోర్ట్ పోలీసులు.

## మా డబ్బులు చెల్లించి.. ప్రారంభోత్సం చేసుకోండి : సంగం డైయిరీ ఎదుట రైతుల ఆందోళన




హైదరాబాద్ పెన్ పవర్:నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ లో ఉన్న సంగం డైయిరీ ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. సంగం డైయిరీ ప్రారంభోత్సవాన్ని అడ్డుకున్నారు. దీనికి కారణం లేకపోలేదు. గతంలో వీటీ డైయిరీ పేరుతో ఈ సంస్థ నడిచేది. వీటీ డైయిరీ దివాళా తీసింది. అంతేకాకుండా పాలు పోసిన రైతులకు లక్షల రూపాయల్లో బకాయి పడింది. బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని ఎగ్గొట్టింది. ఈ క్రమంలోనే బ్యాంక్ అధికారులు.. వీటీ డైయిరీని.. సంగం డైయిరీకి అమ్మేశారు.

వీటీ డైయిరీని టేకోవర్ చేసిన సంగం డైయిరీ.. 2024, ఆగస్ట్ 28వ తేదీ ప్రారంభోత్సవ వేడుక ఏర్పాటు చేసింది. విషయం తెలిసిన రైతులు పెద్ద సంఖ్యలో డైయిరీ దగ్గరకు వచ్చారు. పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం నుంచి సరైన సమాధానం రాకపోవటంతో.. సంగం డైయిరీ ఎదుట ధర్నాకు దిగారు బాధిత రైతులు.పాత కంపెనీకి పాలు పోశామని.. ఆ డబ్బులు ఇవ్వలేదని.. రైతులకు సెటిల్ మెంట్ చేయకుండా కొత్త యాజమాన్యం ఎలాంటి పనులు ప్రారంభిస్తుందని ప్రశ్నిస్తున్నారు. బ్యాంక్ అధికారులు, సంగం డైయిరీ యాజమాన్యం కుమ్మక్కు అయ్యి.. రైతులకు అన్యాయం చేసి.. డైయిరీని దక్కించుకుందని విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని బకాయిలు ఇప్పించాలని కోరుతున్నారు రైతులు.

# కవితకు బెయిల్ రావడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన





హైదరాబాద్ పెన్ పవర్:ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ, సీబీఐ కేసుల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు నిన్న బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. కవితకు బెయిల్ రావడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కోణంలో స్పందించారు. ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ రావడానికి 15 నెలలు పట్టిందని, కానీ కవితకు ఐదు నెలల్లోనే బెయిల్ వచ్చిందని అన్నారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు ఇప్పటికీ బెయిల్ రాలేదని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు షేరింగ్ చేసినందుకు ప్రతిఫలంగానే కవితకు బెయిల్ వచ్చింది అని వ్యాఖ్యానించారు. కవితకు ఇంత త్వరగా బెయిల్ రావడం వెనుక బీజేపీ మద్దతు ఉందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలాగని తానేమీ కవితకు బెయిల్ రావడాన్ని తప్పుబట్టడంలేదని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని వివరించారు. తెలంగాణలో బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలవడానికి హరీశ్ రావు పనిచేశారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు, కవిత బెయిల్ కు సంబంధం ఉందన్న చర్చ జరుగుతోందని వెల్లడించారు. కేసీఆర్ ప్రతిపక్ష నేత... జీతం తీసుకుంటూ హోదాకు న్యాయం చేయకపోతే ఎలా?: రేవంత్ రెడ్డి

కేసీఆర్ ప్రతిపక్ష నేత అని, ప్రతిపక్ష నేత హోదాలో జీతం తీసుకుంటూ, హోదాకు న్యాయం చేయకపోతే ఎలా? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ బయటికి వచ్చి ప్రజల కోసం పోరాటం చేయాలని అన్నారు. కేసీఆర్ కు ప్రతిపక్ష నేత హోదాలో జీతాలు ఇస్తున్నామని వెల్లడించారు. జీతం తీసుకుంటున్నందుకు కేసీఆర్ ప్రజల్లో తిరగాలని హితవు పలికారు. ప్రతిపక్ష నేతగా ప్రభుత్వ వ్యవస్థలను వాడుకుంటున్న కేసీఆర్... తన హోదాకు తగిన విధంగా పనిచేయకపోతే ఎలా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

## నిండుకుండలా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్..12గేట్లు ఓపెన్..



హైదరాబాద్ పెన్ పవర్: ఎగువ నుంచి వస్తున్న వరద నీరు వచ్చి చేరుతుండటంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిండు కుండలా తలపిస్తోంది. ప్రాజెక్టుకు 1లక్షా 43వేల 567 క్యూసెక్కులు వరదనీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నిండి నిండు కుండలా కనిపిస్తోంది. డ్యాం నీటి నిల్వ సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నిల్వ 312.02 టీఎంసీలకు చేరింది. దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు 12 గేట్లు పది అడుగుల మేర ఎత్తి 1లక్షా 43వేల 567 క్యూసెక్కుల నీటిని దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు.

## హైదరాబాద్‌కు చేరుకున్న కవిత



హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు చేరుకున్నారు. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీలోని తీహార్ జైల్లో ఉన్న కవిత దాదాపు ఐదున్నర నెలల తర్వాత హైదరాబాద్ కు వచ్చారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు దగ్గర బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఫ్లెక్సీలతో ఆమెకు ఘనస్వాగం పలికారు. కవిత వెంట ఆమె భర్త అనిల్, కేటీఆర్, హరీశ్ రావు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఆమె నివాసానికి వెళ్లనున్నారు కవిత.

**పోరాటం కొనసాగుతుంది**

లిక్కర్ స్కాం కేసులో ఈడీ, సీబీఐ కేసుల్లో ఆగస్ట్ 27న సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే..153 రోజులు జైల్లో ఉన్న కవిత 27న రాత్రి 8గంటల 10 నిమిషాలకు జైలు నుంచి విడుదల అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కవిత.. న్యాయం గెలిచిందని..తన పోరాటం కొనసాగుతుందన్నారు. ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు.తనను ఇబ్బంది పెట్టిన వాళ్లకు వడ్డీతో సహా చెల్లిస్తానని చెప్పారు.

**ట్రయల్ కోర్టుకు కవిత**

ఆగస్టు 28న ఉదయం లిక్కర్ స్కాం కేసులో కవిత ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు వర్చువల్ గా హాజరయ్యారు. సీబీఐ దాఖలు చేసిన చార్జ్ షీట్ పై విచారణ జరిగింది. క్వాలిటీ డాక్యుమెంట్స్ ఇవ్వాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరారు. దీంతో తదుపరి విచారణను సెప్టెంబర్ 11కు వాయిదా వేసింది కోర్టు. విచారణ అనంతరం కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు బయల్దేరారు కవిత.

# బయటకు రాగానే కేసీఆర్ కు కవిత ఫోన్.. 'నాన్నా' అంటూ భావోద్వేగం

- కవిత ఆరోగ్యం గురించి ఆరా తీసిన మాజీ ముఖ్యమంత్రి
- మధ్యాహ్నం హైదరాబాద్ కు చేరుకోనున్న కవిత
- నేరుగా ఎర్రవెల్లి ఫాంహౌస్ కు వెళ్లి తండ్రిని కలవనున్న ఎమ్మెల్సీ





హైదరాబాద్ పెన్ పవర్:ఢిల్లీ లిక్కర్ స్కాంలో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవిత జైలు నుంచి విడుదలయ్యారు. తీహార్ జైలు వద్దకు వచ్చిన భర్త, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులను కన్నీళ్లతో పలకరించిన కవిత.. కారెక్కిన తర్వాత తన తండ్రి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఫోన్ చేశారు. ఐదు నెలల తర్వాత తండ్రి గొంతు వినడంతో 'నాన్నా..' అంటూ భావోద్వేగానికి గురయ్యారు. కాసేపటి వరకు దు:ఖం నుంచి తేరుకోలేకపోయారు. 'బిడ్డా ఎట్లున్నవ్.. పాణం మంచిగున్నదా' అంటూ కేసీఆర్ అడిగినట్లు సన్నిహితవర్గాలు తెలిపాయి. కూతురును ఓదార్చిన కేసీఆర్.. బాధ పడకు ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో! అంటూ జాగ్రత్తలు చెప్పారట. తండ్రి ఆరోగ్యం గురించి కవిత కూడా ప్రశ్నించినట్లు తెలిసింది. కాగా, మంగళవారం రాత్రి జైలు నుంచి బయటకు అడుగుపెట్టిన కవిత.. రాత్రి ఢిల్లీలోనే ఉన్నారు. బుధవారం మధ్యాహ్నానికి హైదరాబాద్ చేరుకుంటారు. ఆపై నేరుగా ఎర్రవల్లిలోని ఫాంహౌస్ కు వెళ్లి తండ్రి కేసీఆర్ ను కలుసుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# మద్యం మత్తులో సెల్ టవర్ ఎక్కి హల్ చల్









రాజన్న సిరిసిల్ల జిల్లాలో మద్యం మత్తులో ఓ వ్యక్తి వీరంగం సృష్టించారు. తంగళపల్లి మండలం తాడూరు గ్రామంలో శ్రీనివాస్ అనే వ్యక్తి మద్యం మత్తులో జాతీయ జెండా పట్టుకుని సెల్ టవర్ ఎక్కి హంగామా సృష్టించాడు. సెల్ టవర్ ఎక్కి తలకిందులుగా జెండా ఎగురవేసి తాడుతో జెండాను కట్టేసాడు. కాసేపు పోలీసులకు చుక్కలు చూపించాడు. ఎట్టకేలకు స్థానికులు, పోలీసులు అతడిని కిందకు దించారు. సెల్ టవర్ ఎందుకు ఎక్కావని అడిగితే వందే మాతరం అంటూ హంగామా చేశాడు శ్రీనివాస్. నా భారత దేశం.. నా మాతృభూమి, నా సహోదరులు పిచే మూడ్ అంటూ పోలీసులకు సెల్యూట్ చేస్తూ కాసేపు హల్ చల్ చేశాడు.

# బెంగాల్ లో హెల్మెట్ పెట్టుకుని బస్సు నడుపుతున్న డ్రైవర్లు..

**బీజేపీ బంద్ పిలుపుతో పలుచోట్ల ఉద్రిక్తతలు**

**హెల్మెట్ పెట్టుకుని డ్యూటీ చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలు**

**బస్ డ్రైవర్లకు హెల్మెట్లు అందజేసిన అధికారులు**



**హైదరాబాద్ పెన్ పవర్:**పశ్చిమ బెంగాల్ లోని కోల్ కతా, కూచ్ బెహర్ సిటీలలో బుధవారం ఆర్టీసీ బస్ డ్రైవర్లు హెల్మెట్లు ధరించి డ్యూటీ చేశారు. ప్రభుత్వ బస్సులలో దాదాపుగా డ్రైవర్లు అందరూ హెల్మెట్లు పెట్టుకుని బస్సు నడపడం కనిపించింది. దీనికి సంబంధించిన పలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. బైక్ నడుపుతున్నపుడు హెల్మెట్ తప్పనిసరి కానీ బస్సు నడపడానికి హెల్మెట్ ఎందుకని నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానిక మీడియా సంస్థల ప్రతినిధులు డ్రైవర్లను కదిలించగా.. ప్రభుత్వమే తమను హెల్మెట్ పెట్టుకోమని చెప్పిందని వివరించారు. డ్యూటీ ఎక్కేముందు ఉన్నతాధికారులు స్వయంగా తామందరికీ హెల్మెట్ ఇచ్చారని చెప్పారు.

కారణం ఏంటంటే..

కోల్ కతాలోని ఆర్జీ కార్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో ఇటీవల ట్రెయినీ డాక్టర్ ఒకరు దారుణ హత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. దీనిపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతుండగా.. మంగళవారం కోల్ కతాలో విద్యార్థులు మెగా నిరసన ర్యాలీ తీశారు. ఈ ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో అదికాస్తా హింసాత్మకంగా మారింది. అటు పోలీసులు, ఇటు నిరసనకారులు గాయాలపాలయ్యారు. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు వాటర్ కెనాన్లను, టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. గాలిలోకి కాల్పులు కూడా జరిపారు. ఈ క్రమంలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి.

పోలీసుల తీరును నిరసిస్తూ బీజేపీ బుధవారం 12 గంటల బెంగాల్ బంద్ కు పిలుపునిచ్చింది. ప్రజలంతా స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చింది. ఈ బంద్ పిలుపును ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని, ఎలాగైనా బంద్ ను విఫలం చేయాలని అధికారులను ఆదేశించింది. సెలవులో ఉన్నవారు, అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రభుత్వ ఉద్యోగులంతా విధులకు హాజరవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో బంద్ కారణంగా ఆర్టీసీ డ్రైవర్లపై దాడులు జరిగే అవకాశం ఉందనే ఆలోచనతో హెల్మెట్లు ధరించి డ్యూటీ చేయాలని సూచించింది. దీంతో బస్ డిపోలలో ఉన్నతాధికారులు ఆర్టీసీ డ్రైవర్లకు హెల్మెట్లు అందజేశారు.

# విమానంలో బ్రెడ్ కోసం పిండి కలిపిన వ్లాగర్.. విరుచుకుపడుతున్న యూజర్లు

- స్పెయిన్ వెళ్తున్న విమానంలో బ్రెడ్ పిండి కలిపిన మహిళ
- తీరిగ్గా ఓ పాత్రలో నీళ్లు పోసి, పిండివేసి కలిపిన వ్లాగర్
- ఆ తర్వాత కాసేపు నాననిచ్చాక మళ్లీ చూపిస్తూ ఎంత మృదువుగా ఉందో కదా అని కామెంట్
- విమానంలో ఇవేం పిచ్చి పనులంటూ సోషల్ మీడియా ఫైర్
- మిలియన్ వ్యూస్ సంపాదించుకున్న వీడియో



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందివచ్చిన తర్వాత మహిళలు ఇంటి పనులు కూడా బస్సుల్లో చేసుకుంటున్నట్టు కొన్ని వీడియోలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా దీనికి మించిపోయే వీడియో ఒకటి తాజాగా వైరల్ అవుతోంది. ఓ మహిళ ఏకంగా విమానంలో బ్రెడ్ కోసం పిండి ముద్ద తయారుచేసింది. ఈ వీడియోపై సర్వత్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

విమానంలో స్పెయిన్ వెళ్తున్న ఓ మహిళ విండో సీట్ పక్కన కూర్చుని ఏకంగా బ్రెడ్ పిండితయారుచేసింది. వ్లాగర్ అయిన ఆమె భూమికి కొన్ని వేల అడుగున ఎత్తున రొట్టె పిండి చేస్తున్న వీడియోపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ఆమె వద్ద ఉన్న పాత్రలో తొలుత నీళ్లు వేసి ఆపై పిండి వేసింది. అందులో సరిపడా ఉప్పు వేసి చపాతి పిండిలా కలిపింది. దానిపై తడిగుడ్డ కప్పింది. కాసేపటికి పిండి మృదువుగా తయారైంది. ఆ తర్వాత రాత్రంతా ఉంచి పులియబెట్టాలని పేర్కొనడంతో వీడియో ముగుస్తుంది. ఈ వీడియోను ఆమె తన ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన వెంటనే యూజర్లు కామెంట్లతో హోరెత్తించారు.

విమానంలో అలాంటి పిచ్చిపనేంటని కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తే.. సోషల్ మీడియా దృష్టిని ఆకర్షించేందుకేనని మరికొందరు కామెంట్ చేశారు. తానే కనుక విమానంలో ఆమె పక్కన కూర్చుంటే వెంటనే మరో సీటుకు మారిపోయి ఉండేవాడినని ఓ యూజర్ రాసుకొచ్చాడు. విమానమేమైనా వంట చేసే ప్రదేశమా? అని మరొకరు మండిపడ్డారు. మరో యూజర్ అయితే.. ఈ వీడియోకు పార్ట్ 2 కూడా ఉండొచ్చని అభిప్రాయపడ్డాడు.

ఈ కామెంట్లపైనా ఆమె స్పందించింది. ఓ క్రియేటర్ విమానంలో పాస్తా చేయడం చూసి తానిది ట్రై చేశానని, ఏది ఏమైనా మీ కామెంట్లకు థ్యాంక్స్ చెప్పుకుంటున్నట్టు పేర్కొంది. ఈ వీడియోకు ఇప్పటి వరకు 1.1 మిలియన్ వ్యూస్ వచ్చాయి.

# చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కారుపై కోడిగుడ్లతో దాడి



**హైదరాబాద్ పెన్ పవర్:**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యపై కోడిగుడ్లతో దాడి చేశారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. 2024, ఆగస్ట్ 28వ తేదీ బుధవారం.. ఎమ్మెల్యే యాదయ్య.. నియోజకవర్గంలోని షాబాద్ లో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీకి వచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్ అనుచరులు, కార్యకర్తలు అడ్డుకున్నారు. గో బ్యాక్ యాదయ్య అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన కాలె యాదయ్య.. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారు నియోజకవర్గం ఇంచార్జి బీమ్ భరత్. యాదయ్య పార్టీలో చేరినప్పటి నుంచి రెండు వర్గాలు చీలారు కార్యకర్తలు. ఈ క్రమంలో యాదయ్య షాబాద్ రావటంతో.. భరత్ వర్గీయులు అడ్డుకుని.. కోడి గుడ్లు విసిరారు. దీంతో యాదయ్య అనుచరులు సైతం భరత్ అనుచరులపై దాడికి ప్రయత్నించారు. కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జికి సమాచారం ఇవ్వకుండా ఎలా వస్తారంటూ నిలదీశారు భరత్ అనుచరులు. పదేళ్లుగా షాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని.. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అణిచివేశారని.. అలాంటి యాదయ్య ఇప్పుడు షాబాద్ ఎలా వస్తారంటూ ప్రశ్నించారు.. నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలకు కాకుండా తన అనుచరులకే నామినేటెడ్ పోస్టులు ఇస్తున్నారంటూ ఎమ్మెల్యే యాదయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు భరత్ అనుచరులు.

# జగన్ కు షాక్.. వైసీపీకి రాజీనామా చేసే యోచనలో మోపిదేవి

**త్వరలో టీడీపీ గూటికి చేరనున్న వైసీపీ ఎంపీ**

**వైసీపీ బాపట్ల నియోజకవర్గం ఇంఛార్జిగా ఉన్న రాజ్యసభ ఎంపీ**

**జగన్ కు అత్యంత సన్నిహితుడి నిర్ణయంతో పార్టీ శ్రేణుల్లో ఆందోళన**

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర వైఫల్యం తర్వాత వైసీపీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. సీనియర్ నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. రాజీనామా చేసి కొంతమంది టీడీపీలో చేరుతున్నారు. ఇటీవలే గుంటూరు నియోజకవర్గం నుంచి ఇద్దరు నేతలు వైసీపీకి గుడ్ బై చెప్పారు. తాజాగా వైసీపీ రాజ్యసభ సభ్యుడు, బాపట్ల నియోజకవర్గం ఇంఛార్జి మోపిదేవి వెంకటరమణ కూడా పార్టీని వీడనున్నట్లు సమాచారం.

వైసీపీ చీఫ్, మాజీ సీఎం జగన్ కు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన మోపిదేవి పార్టీని వీడనున్నారనే వార్తలతో పార్టీ శ్రేణులు షాక్ కు గురవుతున్నాయి. ఆయన త్వరలో టీడీపీ గూటికి చేరాలని నిర్ణయించుకున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

వైసీపీలో అంతర్గత విభేదాల కారణంగానే సీనియర్ నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నట్లు తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం ఎంపీ మోపిదేవి వెంకటరమణ వైసీపీకి రాజీనామా చేయనున్నారని సమాచారం. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించనున్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. దీంతో పాటు రాజ్యసభ సభ్యత్వానికి కూడా మోపిదేవి రాజీనామా చేస్తారని తెలుస్తోంది.

# కోట్లాది మందికి గౌరవం కల్పించిన 'జన్ ధన్'కు పదేళ్లు.. ప్రధాని మోదీ స్పెషల్ ట్వీట్!

**2014లో 'జన్ ధన్ యోజన' పథకాన్ని ప్రారంభించిన ఎన్డీఏ ప్రభుత్వం**

**ఈ ఏడాది ఆగస్టు 14 నాటికి 53.1 కోట్లకు చేరిన లబ్ధిదారుల సంఖ్య**

**అలాగే 2.3 ట్రిలియన్ రూపాయలు దాటిన డిపాజిట్లు**




హైదరాబాద్ పెన్ పవర్:దేశంలో ఆర్థిక సమ్మిళితత్వం పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి గౌరవం కల్పించిన 'జన్ ధన్ యోజన' పథకానికి పదేళ్లు పూర్తయ్యాయంటూ ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా గుర్తు చేశారు. "ఈ రోజు ఇదో అద్భుత సందర్భం. జన్‌ధన్ యోజనకు పదేళ్లు. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన లబ్ధిదారులందరికీ అభినందనలు. జన్ ధన్ యోజన ఆర్థిక సమ్మిళితత్వాన్ని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి, ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం కీలకంగా మారింది" అని ప్రధాని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, 2014లో ఎన్డీఏ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం.. పొదుపు ఖాతాలు, క్రెడిట్, ఇన్సూరెన్స్, పెన్షన్ల వంటి ఆర్థిక సేవలను సరసమైన ధరలకు అందించడంలో కీలకపాత్ర పోషించింది. ఈ ఏడాది ఆగస్టు 14 నాటికి ఈ పథకంలోని లబ్ధిదారుల సంఖ్య 53.1కోట్లకు చేరింది. ఈ లబ్ధిదారుల్లో దాదాపు 300 మిలియన్ల మంది మహిళలు ఉండడం విశేషం. అలాగే డిపాజిట్లు 2.3 ట్రిలియన్ రూపాయలు దాటాయి.

# అలాంటి పోస్టులు పెడితే జీవిత ఖైదు.. యూపీ సర్కార్ హెచ్చరిక

**అనుచిత పోస్టులపై సీఎం యోగి కన్నెర్ర**

**కొత్త పాలసీ తీసుకొచ్చిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం**

**ఇన్ ఫ్లూయెన్సర్లకు బంపర్ ఆఫర్**




హైదరాబాద్ పెన్ పవర్:చేతిలో స్మార్ట్ ఫోన్ ఉందని సోషల్ మీడియాలో ఇష్టం వచ్చిన పోస్టులు పెడతానంటే ఆనక చింతించాల్సి వస్తుందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. దేశ వ్యతిరేక పోస్టులు పెడితే జీవిత ఖైదు తప్పదని స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో పెరిగిపోతున్న అనుచిత పోస్టులపై సీఎం యోగి కన్నెర్ర చేశారు. దీనికి అడ్డుకట్ట వేయడానికి తాజాగా మంగళవారం ఉత్తరప్రదేశ్ డిజిటల్ మీడియా పాలసీ 2024 కు యోగి సర్కారు ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం.. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే జరిమానా, శిక్ష విధించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. దేశ వ్యతిరేక పోస్టులు పెడితే అరదండాలు తప్పవని, మరీ సీరియస్ పోస్టులు పెట్టిన వారికి జీవిత ఖైదు కూడా విధించే అవకాశం ఉందని హెచ్చరించింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ విధానాల ప్రచారానికి ఈ కొత్త పాలసీ తీసుకొచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది. అదే సమయంలో అనుచిత పోస్టుల కట్టడికి కూడా ఈ పాలసీ ఉపయోగపడుతుందని పేర్కొంది. పెద్ద సంఖ్యలో ఫాలోవర్లు, సబ్ స్క్రైబర్లు ఉన్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లకు ప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇచ్చింది. ప్రభుత్వ పథకాలను రెగ్యులర్ గా తమ తమ ఖాతాల్లో పోస్ట్ చేస్తూ ప్రచారం చేస్తే నెలనెలా రూ.8 లక్షల వరకు అందజేస్తామని తెలిపింది. ఈమేరకు మంగళవారం యూపీ సర్కారు ఓ ప్రెస్ నోట్ విడుదల చేసింది.

# ఎంత పెద్ద వాళ్లైనా వదలం.. ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్:అక్రమ నిర్మాణాలు, చెరువుల కబ్జాల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా విషయంలో ఎంత పెద్దవారైనా ఆపేది లేదన్నారు. నాలాలు, %ఖీూ%, బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తామని తేల్చి చెప్పారు. కేటీఆర్ ఫాంహౌస్ అక్రమమని అప్పట్లో తానే కోర్టుకు వెళ్లానని మీడియా చిట్ చాట్ లో చెప్పారు రేవంత్ రెడ్డి. గ్రామ సర్పంచ్ ఫాంహౌస్ నిర్మాణానికి ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. తన కుటుంబ సభ్యుల అక్రమ కట్టడం ఐనా దగ్గరుండి కూల్చివేయిస్తానని స్పష్టం చేశారు రేవంత్. కేటీఆర్ ఫామ్ హౌస్ లీజుకు తీసుకున్న విషయాన్ని ఎన్నికల అఫిడవిట్ లో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ నేత పల్లం రాజు కట్టడాన్నే హైడ్రా మొదలు కూల్చివేసిందన్నారు. చెరువు ,శిఖం భూముల్లో ఫామ్ హౌసులు కట్టుకుంటే తప్పు కానీ వ్యవసాయం చేస్తే తప్పు లేదన్నారు రేవంత్ రెడ్డి. జంట జలాశయాలను రక్షించడమే తమ బాధ్యత అని చెప్పారు రేవంత్. ఫాంహౌసులు కట్టుకున్న సెలబ్రిటీలు మురుగునీటిని జలాశయాల్లో వదిలేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతానికి హైదరాబాద్ కే హైడ్రా పరిమితం అన్నారు. హైడ్రా తన పని తాను చేసకుంటూ పోతుందన్నారు రేవంత్. 30 ఏళ్ల కింద కట్టిన అక్రమ కట్టడాలైనా కూల్చేస్తామన్నారు. కేటీఆర్ కు దమ్ముంటే తన కుటుంబ సభ్యుల అక్రమ కట్టడాలకు సంభంధించి ఆధారాలతో రావాలన్నారు. చెరువులు, కుంటల్లో కొన్ని బిల్డింగ్ లు కట్టుకోవడానికి సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చిందన్నారు రేవంత్. సెక్రటేరియట్ జిహెచ్ఎంసి లాంటి భవనాలపై సుప్రీంకోర్టు అనుమతి ఉందన్నారు.